


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం 21 సెప్టెంబర్ 2025 పేజీలు 05

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


# ఈవీఎం గోదాంను

## తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ,సెప్టెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్) గోదాంలో త్రైమాసిక తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా ఎన్నికల సంఘం నిబంధనల




ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈవీఎంల గోదాంల తనిఖీ నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరై తనిఖీని సమీక్షించారు.

### క్షయ వ్యాధి నివారణ దిశగా

# ప్రభుత్వం చర్యలు

◆ వ్యాధిగ్రస్తులు 3 నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి ◆ బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వారు 350 పోషకాహార కిట్లను అందించడం అభినందనీయం ◆ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వారి సౌజన్యంతో టి.బి. వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారి సుధాకర్ నాయక్‌లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టి.బి.వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ప్రధానమంత్రి టి.బి.ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.టి.బి.వ్యాధిగ్రస్తుల సంక్షేమంలో భాగంగా బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వారు 350 పోషకాహార కిట్లను అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కిట్ల ద్వారా మందులతో పాటు పోషక ఆహారం,వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల,వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుందని, వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు.వ్యాధిగ్రస్తులు 3 నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని,మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు. జిల్లాలో 797 పాజిటివ్ కేసులు ఉన్నాయని, వ్యాధిగ్రస్తుల వివరాలను నిక్షయ మిత్ర పోర్టల్ లో నమోదు చేయాలని, తద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం 10 మంది వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. మిగతా కిట్లను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వ్యాధిగ్రస్తులకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా.వెంకట శ్రీధర్,సంస్థ ప్రతినిధులు, టి. బి. సమన్వయకర్త సురేందర్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థల

# అభివృద్ధికి చర్యలు



ప్రభుత్వం కృషి ● ఎఫ్.ఎల్.ఎన్. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ల్యాబ్‌లు, ● ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలి ● రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణి

● అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా

2లో

### జాతీయ రహదారుల నిర్మాణాలు

# రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకం

- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.



2లో

### విగ్రహాలను ధ్వంసం చేయడం

# హేయమైన చర్య

**లోకేశ్వరం ,సెప్టెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలో బీరప్పా ఆలయ శిఖరం, ఆలయంలోని విగ్రహాలను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసారాని,నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం రోజు సారంగాపూర్ మండల కురుమ సంఘం నాయకులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. విగ్రహాలను ధ్వంసం చేయడం హేయమైన చర్యఅని,తమ ఆరాధ్య దైవం బీరప్ప ఆలయంలో విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని తక్షణమే పట్టుకోవాలని,ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు పెద్దోళ్ల మల్లేష్,ఎకిలేరి పెద్ద పోతన్న,ఎకిలేరిచిన్నయ్య,బింగి రంజిత్‌కుమార్,ఎకిలేరిపోతన్న,దుబ్బ భోజన్న,కండేల పోతన్న,బజారు చిన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.



### జాతీయరహదారులు,ఎన్ఏచ్ఏఐ ప్రాజెక్టులపై

# వీడియో కాన్ఫరెన్స్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు జాతీయ రహదారులు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టుల పై సంబంధిత జిల్లాల కలెక్టర్లు , అటవీ శాఖ అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి , ట్రైనీ కలెక్టర్ సలోని, ఆర్డిఓ స్రవంతి నేషనల్ హైవే అధికారి సుభాష్




కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని భోరజ్ జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ నిర్మాణానికి సంబంధించి సన్నాహక సమావేశంలో అదిలాబాద్ – బేల జాతీయ రహదారి (ఎన్ ఏచ్ 353బి)లో భాగంగా భోరజ్ జంక్షన్ వద్ద నిర్మించనున్న వెహికల్ అండర్ పాస్ (వెహికల్ అండర్ పాస్) అభివృద్ధి పై శనివారం చీఫ్ సెక్రటరి నిర్వహించిన వీసీ లో అండర్ పాస్ నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ, కావలసిన అనుమతుల పై సవివరంగా చర్చించారు.ఈ విషయం పై సోమవారం ముఖ్యమంత్రి ఎన్ ఏచ్ అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రాజెక్టుల అభివృద్ధి,ఇతర అనుబంధ అంశాలపై సమగ్ర చర్చ నిర్వహించి ముఖ్యంగా, ప్రాజెక్టుల వేగవంతమైన అమలుకు అవసరమైన చర్యలపై అధికారులకు ముఖ్య కార్యదర్శి సూచనలు జారీ చేశారు.

# ఎరువుల కోసం

## రైతుల రాస్తారోకో




**జన్నారం, సూర్య మేజర్ న్యూస్ :**

ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి రాస్తారోకో చేశారు. ఉదయం నుంచి మన గ్రోమోర్ ఎరువుల దుకాణంలో ఎరువుల కోసం లైన్ లో ఉన్నప్పటికీ సాయంత్రం అయినప్పటికీ పొద్దంతా కేవలం 50 మంది రైతులకు మాత్రమే యూరియా ఇచ్చారని రైతులు తెలిపారు. శనివారం మన గ్రోమోరు దుకాణం ముందు యూరియా బస్తాల కోసం రైతులు బారులు తీరారు. ఓపిక నశించి దుకాణం సమీపంలో గల రహదారిపై మూకుమ్మడిగా రైతులు రాస్తారోకో చేశారు. ఓటిపి రాకపోవడంతోనే సరిగా యూరియా బస్తాలు ఇవ్వడం లేదని డీలర్ చెబుతున్నాడని రైతు వద్ద ఉన్న పాసుబుక్కు ఆధారంగా ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింప చేశారు.

## గ్రామపంచాయతీ ముట్టడి వినతి పత్రం



**కెరమెర,సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ముట్టడించి పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి గణేష్‌కు విహెచ్‌పిఎస్ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం సమర్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు.దివ్యాంగులకు 4000 నుండి 6000 వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులకు 2000 నుండి 4000 రూపాయలు పెంచుతామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కండరాలు పూర్తిగా క్షీణిత కలిగిన వారికి 15 వేల రూపాయలను అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు తిరుసుల్ల సాయి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ మాదిగ చేయూత పెన్షన్ దారులు పరమేశ్వర్ శంకర్ బాలాజీ బాబూరావు మైను తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

ఆదివారం 21 సెప్టెంబర్ 2025

# ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి చర్యలు

- అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి - ఎఫ్.ఎల్.ఎన్. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ల్యాబ్‌లు - ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలి - రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం విద్య సంస్థల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులు, సెక్టోరియల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పూర్వ ప్రాథమిక పాఠశాలల నియామకాలు, ప్రొక్యూర్ మెంట్ కమిటీ ఏర్పాటు, ఎఫ్.ఎల్.ఎన్. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ల్యాబ్‌లు, ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో నాటిన మొక్కల వివరాలు ఇతర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఫండమెంటల్ లిటరసీ, న్యూమరసిలో జిల్లాల వారీగా ప్రగతి, జిల్లా పరిషత్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలలో నిర్వహిస్తున్న ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా తరగతులు, లైబ్రరీల నిర్వహణ - ఏర్పాటు, బ్యాండ్ యాక్టివిటీస్, డ్రాప్ బాక్స్ క్లియరెన్స్, యు డైస్, అపార్ స్థాయి, ప్రధానమంత్రి పోషణ్, పర్ఫార్మెన్స్ గ్రేడ్ ఇండికేటర్స్ ఇతర అంశాలపై




సమీక్షించారు. ప్రభుత్వం విద్యారంగ బలోపేతానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను జిల్లా, మండల, గ్రామస్థాయిలలో పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సముదాయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల అభివృద్ధి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ఇతర కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖ అధికారుల సమన్వయంతో ప్రతి పాఠశాలలో అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను నిరంతరం సందర్శించి పాఠశాలల నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, పాఠశాలలో నెలకొన్న సమస్యలపై పర్యవేక్షించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు ఉప్పులేటి శ్రీనివాస్, ఆబిద్ అలీ, మధుకర్, భాగ్యలక్ష్మి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# అక్రమంగా తరలిస్తున్న

## 3 క్వింటాళ్ల పీడిఎస్ బియ్యం పట్టివేత

### - తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ

**మందమర్రి, సెప్టెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలంలోని రవీంద్రఖని రైల్వే స్టేషన్ నుంచి రైలులో రాష్ట్ర సరిహద్దులు దాటించేందుకు సిద్ధంగా ఉన్న 3 కింటాళ్ళ పీడిఎస్ బియ్యం పట్టుకున్నట్లు మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా మహారాష్ట్ర బ్లాక్ మార్కెట్ కు తరలించేందుకు పీడిఎస్ బియ్యం సిద్ధంగా ఉన్నాయని నమ్మదగిన సమాచారం మేరకు శనివారం మండలంలోని రవీంద్రఖని రైల్వే స్టేషన్ లో తరలించేందుకు సిద్ధంగా 3 క్వింటాళ్ల సన్న బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు



చేశామని, పట్టుకున్న 12 బియ్యం మూటలను ఎంఎల్ఎస్ పాయింట్ కు తరలించామని తెలిపారు. పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్న పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి నిల్వ ఉంచిన, అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సతీష్ హెచ్చరించారు. ఈ దాడిలో మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయ రహదారుల నిర్మాణాలు

# రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకం

### - జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్
### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.

**నిర్మల్ ప్రతినిధి సెప్టెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

జాతీయ రహదారుల నిర్మాణాలు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో జాతీయ రహదారుల నిర్మాణ పనులు, భూసేకరణ సమస్యలు, పెండింగ్ మ్యుటేషన్, ఫారెస్ట్ క్లియరెన్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, నేషనల్ హైవేస్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్మాణాలతో రవాణా సౌకర్యాల అభివృద్ధితో పాటు వాణిజ్య, పారిశ్రామిక రంగాలు పురోగమిస్తాయని తెలిపారు. రహదారుల నిర్మాణాలు జరుగుతున్నా జిల్లాల్లో భూసేకరణ, మ్యుటేషన్, అటవీ అనుమతుల ప్రక్రియలను వెంటనే పూర్తి చేసి, నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పూర్తయిన రహదారులతో పాటు, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పరిహారం చెల్లింపులు, మ్యుటేషన్ తదితర అంశాలను వేగవంతం చేయాలన్నారు. ఎటువంటి కారణాలతోనూ రోడ్ల నిర్మాణంలో ఆటంకాలు తలెత్తకూడదని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాల వారీగా భూసేకరణ స్థితిగతులను ప్రధాన కార్యదర్శి చర్చించారు. భూసేకరణ సమస్యలు, న్యాయపరమైన ఇబ్బందులు, పరిహారం చెల్లింపులు, రికార్డుల అప్‌డేషన్ వంటి అంశాలపై కలెక్టర్లు వివరాలు సమర్పించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డి ఎఫ్ ఓ నాగిని భాను, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# సిర్పూర్ (టి) జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు.

**సిర్పూర్ (టి), సూర్య మేజర్ న్యూస్:** సిర్పూర్ (టి) మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ మాట్లాడుతూ పువ్వులనే దేవతగా పూజించే తెలంగాణ ఆడపడుచుల ప్రకృతి పండగ.. ఆడపిల్లను పుట్టనిద్దాం..బ్రతకనిద్దాం.. ఎదగనిద్దాం.. చదవనిద్ధం అనే నినాదంతో బతుకమ్మ పండుగ సంబరాలు తొమ్మిది రోజులు జరుపుకుంటున్న సందర్భంగా విద్యార్థులకు



తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.. ఆడపిల్లలు అంటేనే వద్దు అనుకునే రోజుల నుండి అన్ని రంగాలలో ముందు ఉంటున్నారని సమాజంలో మంచి హోదాను సాధించే దిశగా ఆడపిల్లలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు తల్లిదండ్రులు గర్వంగా చెప్పుకునే విధంగా ప్రతి ఒక్కరూ భవిష్యత్తు నిర్మించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాంతి కుమారి, మాధవి, షహనాజ్, లక్ష్మీనారాయణ,ఓం ప్రకాష్, శ్యాంసుందర్ , విద్యార్థులు పాల్గొన్నారు.

### నాటు సారాయి రవాణా

# చేస్తున్న వాహనం స్వాధీనం

### - కేసు నమోదు

**కాగజ్ నగర్ టౌన్ సెప్టెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్**

చింతలమానేపల్లి మండలంలోని లంబడిహెట్టి,రణవెల్లి గ్రామాల్లో కాగజ్‌నగర్ ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటు సారాయి తయారీలో ఉపయోగించే 300 లీటర్ల బెల్లపు పానకాన్ని ధ్వంసం చేసి, 20 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే లంబడిహెట్టి గ్రామం నుండి రవాణా అవుతున్న వాహనాన్ని తనిఖీ చేసి 10 లీటర్ల నాటు సారాయి, ఒక బైక్, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ



కేసులో లంబడిహెట్టి గ్రామానికి చెందిన బానోత్ ధన్‌రాజ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వి.రవి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సైలు పి.లోభానంద్, ఐ.సురేష్‌తో పాటు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచి నీళ్ళ కోసం మహిళల రాస్తా రోకో!

**కాగజ్నగర్, సెప్టెంబర్ 20 , సూర్య మేజర్ న్యూస్:** కాగజ్నగర్ పట్టణంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో మహిళలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. కొన్ని రోజులుగా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం ఖాళీ బిందెలతో చెకోపోస్ట్ వద్ద ధర్నాకు దిగారు. ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



## రాంపూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం

**భీమిని,సెప్టెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వై ద్య శిబిరం నిర్వహించారు, డా.కిరణ్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వ హించగా . 150 పశువులకు పరీక్షించి చికిత్స టీకాలు వేయడం జరిగింద ని వారు తెలిపారు, వర్షాకాలం దృష్టా రైతులు పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఏదైనా సమస్య ఉంటే తమను సంప్రదించాలి ఈ సందర్భం గా రైతు లకు సూచించారు, ఈ కార్యక్రమంలో డా.కిరణ్ కుమార్, మోను, తిరుపతి, కేశవ్, రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థి విద్యా సంస్థలో ఘనంగా బతుకమ్మ సంబురాలు





**మావల,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థి బిఇడి కాలేజ్ మావలలో శనివారం అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించటం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుజాత రిటైర్డ్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొన్నారు ముఖ్య అతిథి సుజాత మాట్లాడుతూ తెలంగాణలో అతి ముఖ్యంగా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని ఆడ పడుచులు ఆడ బిడ్డలు పూలను పూజిస్తూ జరుపుకునే పండుగ బతుకమ్మ అని కొనియాడారు అలాగే కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతికగా నిలుస్తూ పూలను పూజించే గొప్ప పండుగ ప్రపంచంలోనే మరెక్కడా లేని పండుగ మన తెలంగాణ ప్రాంతంలోనే జరుపుకునే పండుగ బతుకమ్మ అని తెలిపినారు అలాగే శ్రీరామానుజం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బీనదేవి మాట్లాడుతూ భగవంతుడిని పూలతో పూజిస్తూ అదే పూలను భగవంతుడిగా పూజిస్తారని 9 రోజుల పాటు 9 రూపాల్లో పూజిస్తారని అన్నారు విద్యార్థి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ ను పెర్చడానికి ముందురోజే ఆడవాళ్లు రంగు రంగుల పూలను కోసి తీసుకొస్తారని మొదటి రోజున బతుకమ్మను పెర్చే పూలలో ప్రదానంగా తంగేడు, గానుగ, తామారా, చామంతి పూలు బంతి పూలు సీత జడలు ఎక్కువగా ఉపయోగిస్తారని అన్నారు ఇట్టి కార్యక్రమంలో డిగ్రీ, జూనియర్ కళాశాల అధ్యాపకులు వెంకట్రాంరెడ్డి, ప్రవీణ్, శ్రీకాంత్, రవి, హేమలత,అడేళ్లు, చంద్రశేఖర్, నర్సింగ్, కిషోర్, అనిల్ మరియు బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి అధ్యాపకులు స్కూల్ ఉపాధ్యాయులు అందరు పాల్గొని 2025 బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపినారు అలాగే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## విజేత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా విజేత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం నుండి దసరా సెలవులు ప్రారంభం అవడంతో ఖానాపూర్ మండలంలోని విజేత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పూజలు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. విద్యార్థులు అందరూ అంత ఒక్క చోట చేరి బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. చిన్నారులు సైతం బతుకమ్మలను అందంగా పేర్చి , బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఇందులో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు సుధాకర్, రాజేష్, పాషా,సుష్మిత,రమ, గంగజల, గౌరీ, శైలజ,మమత,అంజలి, నవీన, స్రవంతి,విజయ,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

### నేరడిగొండ నుండి ప్రపంచ శాంతి అవార్డుకు

## ఎంపికైన మండలవాసి

### డాక్టర్ అమృత్ కుమార్

**నేరడిగొండ సెప్టెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్.**

హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నాంపల్లి లో జరిగినటువంటి మార్ట్ ఆర్గనైజేషన్ 28వ వార్షికోత్సవం సందర్భంగా నేరడిగొండ మండల వాసి డాక్టర్ అమృత్ కుమార్ ను ప్రపంచ శాంతి ప్రతిభ అవార్డుకు ఎంపిక చేశారు. డాక్టర్ అమృత్ కుమార్ గత కొంతకాలంగా సామాజిక కార్యక్రమాల పట్ల చట్టాలపై క్యాన్సర్ పై, డ్రగ్స్ పై, ప్రజలకు అవగాహన కల్పించడం, పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టినందుకు గుర్తించి మార్ట్ ఆర్గనైజేషన్ వారు జాతీయ శాంతి ప్రతిభ అవార్డులు అందించారు. మండల వాసులు డాక్టర్ అమృత్ కుమార్ ను అభినందించారు.



### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

## మధ్యాహ్న భోజనం ప్రారంభం

**కాసిపేట, సెప్టెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రత్నం



ప్రదీప్ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఏడాది మొత్తం మధ్యాహ్నం భోజనం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మైదం రమేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు గోలేటి స్వామి, సల్మాన్, అక్కిపెల్లి రాజేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### గొర్ల పెంపకందారులపై

### అటవీ అధికారుల వేధింపులు అరికట్టండి

**మందమర్రి, సెప్టెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.** అటవీ ప్రాంతాల్లో గొర్రెలు, మేకల పెంపకం దారులపై అటవీశాఖ అధికారుల వేధింపులను అరికట్టాలని కురుమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులో రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా గోర్లు, మేకలను మేపేందుకు అడవిలోకి అనుమతులు ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లమని తెలిపారు. అడవిలోకి అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో గొర్లు మేకల వృత్తిదారులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, వారిని దృష్టిలో పెట్టుకొని అటవీ అధికారుల వేధింపులు నిలిపివేసేలా చర్యలు చేపట్టి వారికి జీవనోపాధికి ఆటంకం కలగకుండా చూడాలని మంత్రిని కోరామని తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ గొర్లు మేకల కాపరులపై అటవీ అధికారులు దాడులు నిలిపివేసి గొర్లు అడవిలో మేతకు అనుమతించేలా



చర్యల చేపట్టాలని జిల్లా అటవీ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. అలాగే మంచిర్యాల జిల్లాలో గొల్ల కురుమల భవన నిర్మాణానికి స్థలానికి కేటాయించాలని కోరగ దానికి సానుకూలంగా స్పందించి సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి జిల్లాలో స్థలాన్ని కూడా కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి,వెల్ది సాయి తదితరులు పాల్గొన్నారు.

### ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఆధ్వర్యంలో

### గంజాయి,గుడుంబా,అక్రమ మద్యం విక్రయాల

# నియంత్రణకు చర్యలు

### - ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ సిఐ గురువయ్య

**మంచిర్యాల,సెప్టెంబర్20,సూర్య మేజర్ న్యూస్ :**



మంచిర్యాల జిల్లాలోని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ మంచిర్యాల పరిధిలో అక్రమ మద్యం,గంజాయి,గుడుంబా విక్రయాలను అరికట్టి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ పకడ్బందీ చర్యలు చేపడుతుందని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్, మంచిర్యాల సి.ఐ. గురవయ్య తెలిపారు.డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్&ఎక్సైజ్,ఆదిలాబాద్ కె.రఘురామ్, జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి, మంచిర్యాల – కె.జి. నందగోపాల్‌ల ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్, మంచిర్యాల పరిధిలో అక్రమ మద్యం రవాణా, గుడుంబా తయారీ అరికట్టేందుకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించినట్టు పేర్కొన్నారు.ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు. వేరే ప్రాంతాల నుండి అక్రమముగా మద్య తీసుకు వస్తే చట్టపరమైయన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బర్త్ డే, ఏ ఇతర ఫంక్షన్లకైనా ఈవెంట్ (లిక్కర్) పర్మిషన్ తీసుకోవాలని సూచించారు.లేని పక్షములో ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు.గత నవంబర్ 2024 నుండి ఇప్పటి వరకు ప్రొహిబిషన్&ఎక్సైజ్ స్టేషన్ మంచిర్యాల పరిధిలో ప్రత్యేకముగా నిర్వహించిన దాడిలో 40 గుడుంబా (నాటు సారా) కేసులు నమోదు చేసి38 మందిని పట్టుకుని చట్టపరముగా చర్యలు తీసుకున్నమన్నారు. అదేవిధముగా 44 మందిని తహసిల్దార్ ఎదుట గుడ్ బిహేవియర్ కోసం బైండోవర్ చేశామన్నారు.ఆదనముగా నాటుసారా రవాణా చేస్తున్న 12 వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ నాటుసారాయిని అరికట్టేందుకు 30 సెప్టెంబర్ 2025 వరకు ప్రత్యేక గుడుంబా తనిఖీలు కొనసాగించబడతాయని. బైండోవర్ చేసిన వారు మళ్ళీ అక్రమాలకు పాల్పడితే జరిమానాలు విదిస్తామని,ఎంతటి వారినైనా ఆక్రమ కార్యకలాపాలకి పాల్పడితే ఉపేక్షించేది లేదని ప్రొహిబిషన్& ఎక్సైజ్ స్టేషన్, మంచిర్యాల సి.ఐ. గురవయ్య పేర్కొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**భైంసా టౌన్,సెప్టెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బతుకమ్మ వేడుకలను జాతీయ సేవా పథకం మరియు మహిళా సాధికారత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కర్రోల్ల బుచ్చయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం మొత్తం పువ్వులను హారంగా మలిచి దేవతలకు అర్పిస్తుంటే ఆ పువ్వులనే దేవతగా చేసి ఆరాధించే సంస్కృతి తెలంగాణదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిడిసి అధ్యక్షులు డాక్టర్ నాగేష్ మాట్లాడుతూ ప్రకృతి తత్వంగా పువ్వులలో ఆరోగ్యపరమైన అనేక అంశాలు ఉంటాయని తంగేడు పువ్వులో అనేక రకాలుగా ఆరోగ్య కారకమైనటువంటి అటువంటి దానిని తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్ర చిహ్నంగా తీసుకోవడం అనేది జరిగిందని ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఆనందంగా వేడుకను జరుపుకున్నారు వారి ఉత్తరాన్ని గమనించి ప్రిన్సిపల్ విద్యార్థులకు ప్రైజ్ మనీ ప్రకటించి వారికి అందజేశారు ఇంకా వివిధ బహుమతులను కళాశాల తెలుగు విభాగం ఆరె రాజు అందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘునాథ్,మహిళా సాధికారత విభాగం అధ్యాపకులు డా.కల్పన,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆరే.రాజు,డా.ఓం ప్రకాష్,అధ్యాపకులు డా. భీమ్రావు,డా.విజిరెడ్డి,యు.రవికుమార్,డా.శంకర్,డా.నంతోష్ కుమార్,దివ్య,డా.నహేదా,సురేందర్,రామ్మోహన్,రాజయ్య,కిషన్,శ్రావణ్య,అర్షియ,ఉజ్మ మజర్ అబ్దుల్లా,వహీద్,ఇర్ఫాన్, కార్యాలయ సిబ్బంది సిపిటిసి కార్యదర్శి మనోజ్,ఇతర సభ్యులు బాజీరావు బోస్లే,నిఖిల్ చంద్ర,మోసింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.



### బాసర శరన్నవరాత్రి ఉత్సవాల కొరకు

# పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**- మహిళా భక్తుల భద్రత కోసం ప్రత్యేక మహిళ బృందం అయిన శివంగి దళాల ఏర్పాటు - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**నిర్మల్ ప్రతినిధి సెప్టెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

బాసర శ్రీ జ్ఞానసరస్వతి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ ఆదేశానుసారం పోలీసు అధికారులు అన్ని




రకాల భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసారు. ఉత్సవాల కాలంలో భక్తులు అధిక సంఖ్యలో రానున్న కారణంగా ట్రాఫిక్ రద్దీ లేకుండా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించారు.బాసర ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలు, షీ టీమ్స్, క్యూఆర్‌టి టీమ్స్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ తదితరులను క్రమబద్ధంగా నియమించారు. మహిళా భక్తుల భద్రత కోసం నిర్మల్ జిల్లా మహిళా ప్రత్యేక బృందం అయిన శివంగి దళాలు పనిచేస్తాయి అని తెలియ జేశారు.భక్తులు ప్రశాంతవాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే భక్తులు పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

### తవక్కల్ పాఠశాలలో ట్రాస్మా వారి ఆధ్వర్యంలో

## ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల తవక్కల్ పాఠశాలలో శనివారం ట్రాస్మా మంచిర్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలకు డాన్స్‌లతో ఉత్సవాలను చాలా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాల్లోని వివిధ పాఠశాలలోని



ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా మందమర్రి మండల విద్యాధికారి దత్తమూర్తి, రామకృష్ణాపూర్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, మంచిర్యాల జిల్లా ట్రాస్మా ప్రెసిడెంట్ మరియు తవక్కల్ విద్యా సంస్థల అధినేత అబ్దుల్ అజీజ్, ట్రాస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెతుల రాజేంద్రఫణి, ట్రాస్మా జిల్లా ట్రెసరర్ రామకృష్ణ రెడ్డి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్. ఉపేందర్, నస్పూర్ మండల ప్రెసిడెంట్ రామకృష్ణ, నస్పూర్ మండల సెక్రటరీ సత్యనారాయణ, తవక్కల్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పి ఎం జూగాతో సమగ్రాభివృద్ధి.

**కౌటాల 20 సెప్టెంబర్ సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని విర్ధండి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం జూగా (ధర్తి అబా) పథకంతో గిరిజన, ఆదివాసీల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మండల విద్యాధికారి గావుడే.హన్మంతు అన్నారు. శనివారం మండలంలోని వీర్ధండి గ్రామంలో పథకం పై అవగాహన సధస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి సమస్యలపై పరిశీలించారు. జిల్లాలో ఏంపికైన 102 గ్రామాలలో తాగునిరు, రోడ్డు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయల కల్పన కోసం సమగ్ర నివేదిక తయారు చేశామన్నారు. దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఎస్సిఇఆర్పి సేడ్మాకే. వెంకటేష్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ తులసిదాస్, ఐకేపి ఏపియం వినేష్, సిహెచ్సి హరిసింగ్, మాజీ సర్పంచ్ మడావి.రేణుక, పంచాయితీ సెక్రటరీ సురేష్, రాజ్ గోండు సేవా సమితి మండల అధ్యక్షులు పెందోర్ రాజు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.



# కార్మెల్ పాఠశాలలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం

**మందమర్రి, సెప్టెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవాన్ని (స్కిల్స్ స్పార్క్లింగ్ డే) ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జేవియర్ రెక్స్ అధ్యక్షతన నిర్వహించిన స్కిల్స్ స్పార్క్లింగ్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నిక్షిప్తమై ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేలా నూతన ఆవిష్కరణలు రూపొందించేల ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు సెల్ ఫోన్ల వాడకాన్ని తగ్గిస్తూ నూతన ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టి సారించాలనీ విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జేవియర్ రెక్స్ మాట్లాడుతూ పిల్లల లోని సృజనాత్మకతను వెలికితీస్తూ



పాఠ్యపుస్తకాల సారాన్ని నిజ జీవితంలో ఎలా అన్వయించుకోవాలో తెలియచేయడం కోసమే స్పార్క్లింగ్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే విధంగా పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.



తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం విద్యార్థినిలు, ఉపాధ్యాయునిలు నూతన ఉత్సాహంతో బతకమ్మ ఆట పాటలతో సంబరాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లులు పాల్గొన్నారు.

## పూర్వ పాఠశాలకు రిటైర్డ్ ఉపాధ్యాయిని చేయూత

**సోన్,సెప్టెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్**


సోన్ మండలంలోని సిద్దులకుంట ఉన్నత పాఠశాలలో పనిచేసి గతనెలలో పదవీ విరమణ పొందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు తగలపెల్లి నరేందర్ తన స్వంత డబ్బులతో ( పదివేల రూపాయల వరకు) పాఠశాల వరండా గోడలపై జాతీయ నాయకుల చిత్రాలను వేయించి ఉదారత చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు కడారి దశరథ్, చంద్రశేఖర్ రావు, భూమా రెడ్డి,ముర్తుజాఖాన్, విశ్వనాథ్, సుకన్య, పాఠశాల చేర్మెన్ రేఖ, విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.




## లోకేశ్వరంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**లోకేశ్వరం,సెప్టెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల,అమెరికిడ్స్,వేదం ప్రైవేట్ పాఠశాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ



సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు బతుకమ్మ పాటలతో,నృత్యాలతో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు

### 20 వేల రూపాయల విరాళం అందజేత

**సారంగాపూర్,సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్**


నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వైకుంఠాపూర్ ప్రభుత్వ పాఠశాలకు 20 వేల రూపాయల విరాళం అందజేసినట్లు బిజెపి మండల ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీకాంత్ తెలిపారు.ఈ నెల 22 న తన అభిమాన నాయకుడు జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు విరాళాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగన్న, రాజు, శివశంకర్, దేవేందర్,ప్రకాష్,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హామీలు నిరవేర్చాలని వికలాంగుల డిమాండ్

**మందమర్రి, సెప్టెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు వికలాంగులకు ఇచ్చిన హామీలు, సంక్షేమాన్ని వెంటనే అమలు చేయాలని



ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం, విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు రామ్ శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు గడిచినప్పటికీ వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నిలబెట్టు కోలేదని వారు మండి పడ్డారు. వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే నెరవేర్చాలని, పింఛన్ 6000 కు పెంచి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు మొత్తం బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుముల రాజు మాదిగ, సిరికొండ రవి మాదిగ, కొంపల్లి కుమార్ మాదిగ, రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### నాటు సారాయి తయారీదారులపై ఉక్కు పాదం

## మోపుతున్న ఎక్సైజ్ అధికారులు.

**కాగజ్నగర్, సెప్టెంబర్ 20 , సూర్య మేజర్ న్యూస్:**

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్, డిప్యూటీ కమిషనర్ నిషేధం & ఎక్సైజ్ ఆదిలాబాద్, రఘురామ్ మరియు జిల్లా నిషేధం & ఎక్సైజ్ అధికారి బి. జ్యోతి కిరణ్ అదేశాల ప్రకారం కొమరం భీం జిల్లా సిరిపూర్ నియోజకవర్గంలో దసరా పండుగ సందర్భంగా స్పెషల్ డ్రైవ్ లో బాగాంగా గ్రామాల్లో దాడులు నిర్వహించి 40 లీటర్ల నాటుసారాయిని, (200) కిలోలు బెల్లముని, (2) వాహనములు 2 మొబైల్ ఫోన్లు స్వాధీన పరచుకుని, 300 లీటర్లు బెల్లముపానకం ను ద్వంసం చేసి 10 కేసులు నమోదు చేసి 10 మంది నిందితులని అరెస్ట్ చేసి10 మంది నేరస్తులని వివిధ తహశీల్దార్ల ముందర బైండోవర్ చేసి2 బైండోవర్ ఉల్లంఘన కేసులు నమోదు చేసినట్టు కాగజ్నగర్ ఎక్సైజ్ సీఐ వి రవికుమార్ తెలిపారు. నాటుసారాయి, అక్రమ మద్యం అమ్మిన వారిపై కటిన చర్యలు తీసుకుంటా మని, అక్రమ మద్యం మరియు నాటుసారాయి అమ్మిన వారి వివరాలు తెలపాలని ఎక్సైజ్ సీఐ తేలిపారు. ఈ దాడులలో ఎస్సైలు పి.లోభానంద్, ఐ.సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నట్టు తేలిపారు.



## మహిళలు వ్యవసాయ రంగంలో
# ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**సోన్, సెప్టెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్:**

మహిళలు వ్యవసాయ రంగంలో ఆర్థిక అభివృద్ధి సాధించాలని సిరి మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ సీఈఓ ప్రేమలత అన్నారు. శనివారం



మండలంలోని సిద్ధిలకుంట గ్రామంలో ఏపీ మాస్ సంస్థ ఆధ్వర్యంలో సిరి మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యత్వ నమోదు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వ్యవసాయంలో ఆర్థికాభివృద్ధి సాధించాలని మద్యదళారుల వద్ద మోసపోకుండా తాము పండించిన పంటను సంస్థ ద్వారా అమ్మి వచ్చిన కమీషన్ లో వాటా దారులుగా ఉండడమే కాకుండా బయట మార్కెట్ కన్నా తక్కువ ధరకు విత్తనాలు ఎరువులు మందులు, వ్యవసాయ అవసరాలు సంస్థ ద్వారా పొందవచ్చని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ప్రోత్సహిస్తుందని సంస్థలో మన మూలదన వాటాకు సమానమైన ఈక్విటీ గ్రాంట్ ను నాబార్డ్ ద్వారా పొందవచ్చని, భవిష్యత్తులో ఈ సంస్థ ద్వారా అనేక రైతులకు లబ్ధి చేకూరే ప్రయోజనాలు పొందాలి. అంటే రైతులందరూ సిరి మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థలో సభ్యత్వాన్ని తీసుకోవాలని, సంస్థలో 70 శాతం మహిళలకు , 30 శాతం పురుషులకు సభ్యత్వ అవకాశం ఉందని , సంస్థ బోర్డు డైరెక్టర్ లుగా ప్రతి గ్రామం నుండి ఒక మహిళ సభ్యురాలుకు అవకాశం ఉంటుందని , మండలంలో అధిక సంఖ్యలో సభ్యత్వం జరిగితే త్వరలో సోన్ మండల కేంద్రంలో తమ సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించ బోతున్నామని సంస్థ సీఈఓ ప్రేమలత, కోఆర్డినేటర్ పద్మ పేర్కొన్నారు. తదనంతరం పలు రైతులు సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదాపూర్ క్లస్టర్ ఏఈఓ అశోక్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు మార్గం
## - సూపర్ వైజర్.. శశికాంత్

**భీమిని,సెప్టెంబర్20,సూర్య మేజర్ న్యూస్:**

భీమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కర్జీ భీంపూర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం క్షయ వ్యాది పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి క్షయవ్యాధి సూపర్వైజర్ శశికాంత్ హాజరై రోగులు, ప్రజలతో మాట్లాడారు. ఆయన క్షయ వ్యాధి నివారణ కై అవగాహన కల్పిస్తూ అవ గాహన కల్పించారు, రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే ఎక్స్ రే అవసరం ఉన్నవారిని 56 మందిని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లి పరీక్షల నిమిత్తం తిరిగి మరల తీసుకొని రావడం జరుగుతుంది,ఈశిబిరంలో బిపి,షుగర్, హెచ్ ఐ విహెపటైటిస్ బిమరియు టి.బి.పరీక్షలునిర్వహించారు,ఈ శిబిరంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ రామీడి జలపతి, హెల్త్ అసిస్టెంట్ ఉమాశంకర్, ఎం ఎల్ హె చ్ పి ఉమామహేందర్,ప్రవళిక,పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఏ ఎన్ ఎం లు మీనా,హేమలత సంతోషమ్మ,ల్యాబ్ టెక్నిషియాన్ మల్లక్క,ఆశ కార్యకర్తలురాజేశ్వరి,నిర్మల,రజితవసంత,అంగన్వాడీటీచర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం మీడియాకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది

## - ప్రెస్ క్లబ్ 2వ వార్షికోత్సవంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్ :**

సమాజంలో మీడియా కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజాలను తెలుసుకుని ప్రజలకు జవాబుదారీగా మీడియా వ్యవహరించాలని సూచించారు. ఒకప్పటి మీడియాకు ఇప్పటి మీడియాలో ఎన్నో మార్పులు జరిగాయని పలు ఉదాహరణలతో వివరించారు. ముఖ్యంగా తొందరపాటుతో తప్పుడు సమాచారం వలన సమాజాన్ని పక్క దారి పట్టించిన వారు కావద్దని హితవు పలికారు. భారత రాజ్యాంగం ఫోర్త్ ఎస్టేట్ కు ఎంతో ప్రాధాన్యత కల్పించిందన్నారు. జిల్లాలో కొందరు జర్నలిస్టులు మీడియా ద్వారా బయట ప్రపంచానికి చూపుతున్న కథనాలపై స్పందిస్తున్నామని వెల్లడించారు.ప్రజలను ఎప్పటికప్పుడు మీడియా అప్రమత్తం చేయాలని కోరారు. అంతకుముందు పలువురు నాయకులు మాట్లాడుతూ లక్షెట్టిపేటలో ప్రెస్ క్లబ్ భవన్ అనేది ఎన్నో కష్టాలు ఎదుర్కొని జర్నలిస్టులు సాధించారని కొనియాడారు. జర్నలిస్ట్ లకు ఎప్పుడు పార్టీలకు అతీతంగా అండగా ఉంటామన్నారు. మీడియాకు సమాజంలో ప్రధాన పాత్ర ఉందని గుర్తు చేశారు. జర్నలిస్టులు బాధ్యత యుతంగా పని చేయాలని సూచించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లా నాగభూషణం,మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్, పట్టణ అధ్యక్షులు ఆరీఫ్, తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎస్సై సురేష్, సబ్ రిజిస్ట్రార్ సాయి కుమార్, ఎస్టీఓ వసంత్ కుమార్, ఐకేపీ ఏ పీ ఎం భూమక్క,ఏఓ శ్రీకాంత్,వెటర్నరీ వైద్యులు యాకుబ్ రెడ్డి, ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షులు మైలారపు సుధాకర్,సింగల్ విండో చైర్మన్ కాంతయ్య,సురేష్ నాయక్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు అభినయ్,రమేష్ పాత్రికేయులు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియా జిఎం కు మున్సిపల్ కమిషనర్ సన్మానం

**మందమర్రి, సెప్టెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి మందమర్రి ఏరియాకు నూతనంగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జిఎం ఎన్ రాధాకృష్ణను పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు శనివారం జిఎం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణంలో సింగరేణి, మున్సిపల్ పరిధి సంయుక్తంగా ఉండటంతో ఏరియాలోనీ పలు వార్డులో నెలకొన్న సమస్యలపై, అభివృద్ధి పనులపై ఇరువురు చర్చించారు. సింగరేణి యాజమాన్యం పట్టణ అభివృద్ధికి సహకరించాలని జిఎం ను కమిషనర్ కోరారు.

## మోడల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

మందమర్రి, సెప్టెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ సంబరాలు శనివారం పట్టణంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో సంప్రదాయ రీతిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని వివిధ రంగు రంగుల పుష్పాలతో బతుకమ్మలను పేర్చి అందంగా అలకంరించి బతుకమ్మలను ఒక చోట పేర్చి సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేస్తూ వేడుకలను కోలాహాలంగా జరుపుకున్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు పాఠశాల ఆవరణలో విద్యార్థులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొలనులో ఆట పాటలు ముగిసిన అనంతరం బతుకమ్మలను వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకగా జరుపుకునే బతుకమ్మ సంబరాలు ప్రజలు విద్యార్థులు నూతన ఉత్తేజాన్ని నింపాలని ఆకాంక్షించారు. పూల పండుగ బతుకమ్మ పండుగ అని ప్రపంచం లోనే పూవులనే దేవతగా భావించి జరుపుకునే గొప్ప పండగ బతుకమ్మ పండగ అని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాన్ని, ఔన్నత్యాన్ని చాటి చెబుతుందని ఆడపడుచులందరూ కలిసి జరుపుకునే గొప్ప పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళ ఉపాధ్యాయులు విద్యార్థినిలు వారి తల్లులు పాల్గొన్నారు.

## కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ జిఎం డివి సుబ్రహ్మణ్యం సేవలు మరువలేనివిఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమర్రి, సెప్టెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి కొత్తగూడెం కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ జనరల్ మేనేజర్ గా డివి సుబ్రహ్మణ్యం సింగరేణికి అందించిన సేవలు మరువలేనివని ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ అన్నారు. ఈ నెల 30వ తారీఖున పదవీ విరమణ పొందబోతున్న కొత్తగూడెం కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ జనరల్ మేనేజర్ డివి సుబ్రహ్మణ్యం శనివారం ఏరియాలో పర్యటించగా, ఏరియా జిఎం కార్యాలయంలో ఆయనను ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ, జిఎం కార్యాలయ హెచ్వోడీ లు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని, పదవి విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. సింగరేణిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,డిజిఎం ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జా, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఏరియా రక్షణాధికారి భూశంకరయ్య, వర్క్ షాప్ డిజిఎం దూప్ సింగ్, ఐఈడి ఎస్ఈ కే కిరణ్ కుమార్, డిజిఎం ఎఫ్ అండ్ ఏ ఆర్విఎస్ఆర్కె ప్రసాద్, పర్చేస్ అధికారి బాబు, క్వాలిటీ అధికారి ప్రదీప్, ఐటి డివై మేనేజర్ రవి, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలుప్రిన్సిపాల్ ఎం రమేష్

**మందమర్రి, సెప్టెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో తెలంగాణ సంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ పండగ శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని వివిధ రంగు రంగుల పుష్పాలతో బతుకమ్మలను పేర్చి అందంగా అలకంరించి బతుకమ్మలను ఒక చోట పేర్చి సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేస్తూ వేడుకలను కోలాహాలంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయంలో ఒకటియైన పండుగ బతుకమ్మ పండుగని పండుగ విశిష్టత విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించామని తెలిపారు. పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు అమ్మవారి, వేశాధారణలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలపై నృత్యం చేస్తూ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యత సాంస్కృతిక రూపంలో కోలాటం, బతుకమ్మ పాటలతో పాఠశాల ఆవరణలో నృత్యాలు చేస్తూ నూతన ఉత్తేజాన్ని నింపారు.ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ రమేష్, పాఠశాల డీన్ నాగేశ్వరరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ లావణ్య, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత, తిరుమల, ఉపాధ్యాయ బృందం, పిఈటి శివాని, నృత్య గురువు సునార్కర్ రాంబాబు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.